




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 15 నవంబర్ 2025


# అధికార దాహం.. అక్రమంగా అందలం..

జంగపల్లి వెంకట నరసయ్య డి వై ఎస్ ఓ గా అనర్హులు..

సీనియర్ లను తొక్కేసి పైరవిలతో పోస్ట్ కొట్టేసి క్రీడా స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుండు??

ప్రభుత్వ నిబంధనల ఉత్తర్వులను తుంగలో తొక్కి అందలం ఎక్కిన అధికారి...

నీతి నిజాయితో ఈ పోస్టులోకి రాలేదు..

జరగబోయే క్రీడల్లో విద్యార్థులకి ఎలాంటి న్యాయం చేస్తారు?

విద్యార్థులనీ ఎలా ఎంపిక చేస్తారు..

స్కిల్స్ ఉన్నోడికా.. స్కిల్స్ లేని విద్యార్థులకా ఎంపిక!!

జిల్లా విద్యాధికారి వినతి పత్రం అందజేసిన.. కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్..





**దుబ్బాక మేజర్ న్యూస్:..**

క్రీడల యువజన శాఖ అధికారి జంగపల్లి వెంకట నరసయ్య వల్ల దుబ్బాక పరిసర ప్రాంతాల్లో కరాటే కోచింగ్ పనుల్లో అన్యాయం జరిగినదని జిల్లా విద్యాధికారి కి పిర్యాదు చేసిన కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక పరిసర ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా కరాటే క్లాసులు నిర్వహిస్తూ పలు స్కూళ్ల విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయికి తీసుకెళ్లిన అనుభవజ్ఞులైన కరాటే మాస్టర్లు అధిక కృషి చేసి అనేక గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. విద్యార్థులు క్రమంగా క్రీడా ప్రావీణ్యాన్ని పెంపొందించుకునే ఈ

మిగతా 2 లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**సిద్ధిపేట ప్రతినిధి /నారాయణరావుపేట , మేజర్ న్యూస్........**

మండల పరిధిలోని గుర్రాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం రోజున ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం అన్నం, టమాటా పప్పు, సాంబారు, గుడ్డు వండినట్లుగా వంట సిబ్బంది తెలపగా ఆహార పదార్థాలను తనికి చేశారు. కూర నాణ్యత మెరుగుపరచాలని రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు తయారుచేయాలనీ మొత్తం ప్రక్రియను ప్రిన్సిపల్ పర్యవేక్షణ చెయ్యాలని ఏ ఒక్క విద్యార్థికి ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అన్నం తినేముందు విద్యార్థులు ప్రార్థన చేయించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులతో పలకరిస్తూ కడుపునిండా తినాలని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పారవేయ్యకుండా మొత్తం తినాలని శారీరకంగా దృఢంగా ఉంటేనే మానసిక ఆరోగ్యం

మిగతా 2 లో..

## ఇది షాపింగ్ మాలా.... ? పాఠశాలనా?

పాఠశాల వాతావరణం లేని బిల్డింగ్ లో ఎలా కొనసాగిస్తారు.

అద్దె భవనంలోనైనా పాఠశాల వాతావరణం.

కనీస వసతులు ఉండేటట్లు చూడాలని ప్రభుత్వానికి సూచన

హైవే పక్కన ప్రమాదకరంగా కొనసాగుతున్న గురుకుల పాఠశాల

వెంటనే ప్రభుత్వం స్పందించి సొంత భవనం మంజూరు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**మెదక్ మేజర్ న్యూస్ ...**

జనం బాటలో భాగంగా శుక్రవారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కౌడిపల్లి మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా



మిగతా 2 లో..

## ప్రాజెక్టు ఎత్తు పెంపుకు మోక్షమెప్పుడు


నిధుల లేమితోనే నిలిచిన పనులు

30 కోట్లు కేటాయించి సాగు నీటి నిల్వ సామర్థ్యం పెంచాలి

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

నిధుల లేమితో అర్ధంతరంగా నిలిచిన ఘనపూర్ ప్రాజెక్టు పనులకు ప్రభుత్వం నిధులు విడుదల చేసి మోక్షం కల్పించాలనితెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత అన్నారు. శుక్రవారం జన జాగృతి కార్యక్రమంలో భాగంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని క్షేత్రం వద్ద ఉన్న ఘపూర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా నిజాం కాలం నాడు నిర్మించిన ప్రాజెక్టు పూడిక లేక నీటి సామర్థ్యం పెంచక పోవడంతో



మిగతా 2 లో..

## ఇది షాపింగ్ మాలా.... ?
# పాఠశాలనా?



(మొదటి పేజీ తరువాయి..)

సందర్శించారు. పాఠశాలకు చేరుకొని విద్యార్థులతో మాట్లాడి కలిసి భోజనం చేశారు. విద్యార్థుల యోగక్షేమాలను తెలుసుకొని కాసేపు ముచ్చటించారు. భోజనం రోజు ఇలానే పెడుతున్నారా, మెనూ ప్రకారం పాటిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం బాగుంటుందని బదులిచ్చారు. దీంతో కవిత అవును భోజనం నిజంగానే బాగుందనీనిర్వాహకులను అభినందించారు. ఈ రోజు చిల్డ్రెన్స్ డే కావడంతో విద్యార్థులకు చిల్డ్రెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ జనం బాట పర్యటలో భాగంగా కౌడిపల్లి నుండి వెళ్తుంటే అకస్మాత్తుగా షాపింగ్ మాల్ తరహా భవనంలో విద్యార్థులు ఉన్నారని ఇది షాపింగ్ మాలా లేక పాఠశాలనా అని వెళ్లి చూసేసరికి ఇది నిజంగా పాఠశాల అని పాఠశాల వాతావరణం లేని బిల్డింగ్ లో ఎలా కొనసాగిస్తారని ఆమె ప్రశ్నించారు. కనీసం అద్దె భవనానికైనా కనీస వసతులు లేక హైవే పక్కన ప్రమాదకరంగా పాఠశాల భవనం కొనసాగుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి సొంత భవనం మంజూరు చేయాలని ఈ సందర్భంగాడిమాండ్ చేశారు. కనీసం అద్దె భవనంలోనైనా పాఠశాల వాతావరణం కనీస వసతులు ఉండేటట్లు చూడాలని ప్రభుత్వానికి సూచించారు. గత ప్రభుత్వం తప్పిదమే విద్యార్థుల పాలిట శాపంగా మారిందని కవిత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫణి కుమార్, సిబ్బంది, జాగృతి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అధికార దాహం.. అక్రమంగా అందలం..

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంలో వారికి సరైన గుర్తింపు ఇవ్వకుండా అనుభవం లేని వేరే ప్రాంతానికి చెందిన కరాటే మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం అన్యాయంగా ఉందన్నారు. దుబ్బాక ప్రాంతంలో క్రీడా ప్రతిభను పెంపొందించే ఉద్దేశ్యంతో కృషి చేస్తున్న స్థానిక కరాటే మాస్టర్ల ను పక్కన పెట్టడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. డీ వై ఎస్ ఓ సిద్దిపేట జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి జంగపల్లి వెంకట నరసయ్య నిర్ణయం పునరాలోచన చేయబడవలసిందిగా స్థానికంగా సుదీర్ఘంగా సేవలందిస్తున్న కరాటే మాస్టర్ల కు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను పరిశీలించి దుబ్బాక ప్రాంత క్రీడా అభివృద్ధికి అన్యాయం జరగకుండా తగిన సూచనలు ఇవ్వగలర ని కోరుతున్నామన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

(మొదటి పేజీ తరువాయి..)



గా ఉండి చదువుకోడానికి వీలుగా ఉంటుందని సూచించారు. మండలంలోని జక్కాపూర్ గ్రామంలోగల ఐకేపి సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తేమశాతం తనికి చేశారు. తేమశాతం రాగానే వెంటనే గన్నీలలో నింపి లారీలలో లోడ్ చేయించాలని సెంటర్ సిబ్బంది నీ ఆదేశించారు. రోజు రెండు లారీల చొప్పున రామంచ గ్రామ హనుమాన్ మిల్ కు ధాన్యం పంపిస్తున్నామని సెంటర్ సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని కొనుగోలులో జాప్యం కాకుండా చూసుకోవాలి సిబ్బందిని ఆదేశించారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ బాపురెడ్డి డ్రై డే కి వెళ్ళారని ఇతర సిబ్బంది సునీత, సుధారాణి ఫీల్డ్ కి వెళ్లినట్లుగా సిబ్బంది తెలపగా ఆరా తీయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. ఏదో మొక్కుబడిగా ఓ పి రిజిస్టర్ రాస్తూ, ఫీల్డ్, మీటింగ్స్ పేరుతో విధులు నిర్వహించని యెడల కఠిన చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వడం కోసం తరుచు పి ఎచ్ సి నీ పర్యవేక్షణ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు.

# ప్రాజెక్టు ఎత్తు పెంపుకు మోక్షమెప్పుడు



(మొదటి పేజీ తరువాయి..)

సాగు భూములు బీడు భూములు గా మారుతాయని గ్రహించి గత దశాబ్ద కాలం నాడు ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు పూనుకొని పనులు ప్రారంభించిన పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని. గత 7ఏళ్ళ కాలం నుండి నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న ఘూపూర్ ప్రాజెక్టు పనులు అర్ధాంతరంగా నిలిచి పోవడంతో సాగు భూములు బీడు భూములు గా మారాయని నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు పూనుకున్న గత ప్రభుత్వ హయంలో అరకొర నిధులు విడుదల చేయడంతో పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాయని ముంపుకు గురైన రైతుల భూముల కొంతమంది రైతులకు అందగా ఇంకా కొన్ని గ్రామాల రైతులకు భూముల డబ్బులు అందాల్సి ఉందన్నారు. నిజాం కాలం లో నిర్మించిన ప్రాజెక్టు కు ప్రభుత్వం వెంటనే 30కోట్ల నిధులు విడుదల చేసి ప్రాజెక్టు ఎత్తు పనులు జరిగేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వన దుర్గ భవాని మాత ఆలయం చేరుకోగా ఈఓ చంద్రశేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె వన దుర్గ భవాని మాత కు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మ వారిని దర్శించుకొనిప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వీరికి ఆలయ ఇఓ చంద్రశేఖర్ శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

# వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు కనుల పండుగగా జరిగాయి. "బాల్యమంటే మధురస్మృతుల హరివిల్లు, మదిలో దాగిన అనుభూతుల సిరుజల్లు". మహాకవి అన్నట్లు "పాపం పుణ్యం ప్రపంచ మార్గం ఏమీ ఎరుగని పువ్వుల్లారా ఐదురేడుల పాపాలు.. ఆనందం, అమాయకత్వం, ఉత్సాహం మూర్తీ భవించిన వారు బాలలు, వారే భవితకు ఆశ కిరణాలు. అలాంటి పిల్లలకు చదువుతోపాటు ఆటలు, పాటలు అన్ని అంశాలపై చక్కని ప్రోత్సాహం అందిస్తూ సెయింట్ పీటర్స్ పాఠశాల చైర్మన్ ఆంథోనీ రెడ్డి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ రవి కుమార్ రెడ్డి ప్రతి సంవత్సరం ఈ బాలల దినోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా పాఠశాలలో నిర్వహిస్తున్నారు. అనేక వర్ణాలు కలగవలసిన ఇంద్రధనస్సులా అన్ని రకాల ఆటపాటలతో మాటలతో నాట్యాలతో, హర్షద్వానాలతో కన్నుల పండుగగా ఈ కార్యక్రమం చూపరులను ఆకర్షించింది. పిల్లలను ఉత్సాహ పరుస్తూ ఉన్న ఉపాధ్యాయుల యొక్క ప్రోత్సాహం అనిర్వచనీయం.

# చిల్డ్రన్స్ డే వేడుకలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

.పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకులు, పోలీస్ సిబ్బంది, భారత సైన్య సిబ్బంది, అలాగే సంప్రదాయ భారతీయ వేషధారణల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. పిల్లలు ప్రదర్శించిన పాత్రలు దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలపై ఉన్న వారి ఆసక్తిని ప్రతిబింబించాయి. చిన్నారుల ఉత్సాహం, వేషధారణల ఆకర్షణ కార్యక్రమానికి ప్రత్యేక అందాన్ని చేకూర్చింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేష్ పిల్లలకు చాక్లెట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల ప్రతిభను వెలికితీసేందుకు, సృజనాత్మకతను పెంపొందించేందుకు, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన పాత్రలు, వారి అలంకరణలు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో కొండాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని పార్టీ కార్యకర్తలు విజయోత్సాహంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా స్పష్టమైంది. రాబోయే మునిసిపల్, జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది" అని నమ్మకంగా తెలిపారు. విజయానికి తోడ్పడిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలను తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ సర్పంచులు నర్సింలు, వెంకటేశం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, యూత్ అధ్యక్షుడు అశోక్, వినయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో బొల్లారం మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని పార్టీ కార్యకర్తలు విజయోత్సాహంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు పి. జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా స్పష్టమైంది. రాబోయే మునిసిపల్, జిహెచ్ఎంసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది" అని నమ్మకంగా తెలిపారు. విజయానికి తోడ్పడిన ప్రజలకు, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలను తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ పి. లక్ష్మారెడ్డి, మైనార్టీ అధ్యక్షులు అమీర్ ఖాన్, యువ నాయకులు అబ్దుల్ బషీర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రాన్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు సోహెల్, నాయకులు పాండు, విట్టల్ చారి, శంకర్, మచ్చ శీను, ధర్మారావు, రాజు నాయక్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని గొర్రెకల్ దేవనూరు గ్రామపంచాయతీలను శుక్రవారం నాడు డివిజనల్ పంచాయతీ అధికారిని అనిత పర్యవేక్షించి, రికార్డులు పరిశీలించినారు .పారిశుద్ధ్యం, మురికి కాలువలు, డంపింగ్ యార్డ్ లకు వెళ్లి పలు సూచనలు చేసినారు. గొర్రెకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి పుల్లయ్య పై వచ్చిన ఆరోపణ, పారిశుద్ధ్య కార్మికుల వేతనం కోత విధించడం ,రూపాయలు 9500/బి కు బదులు రూపాయలు 8600/బి ఇవ్వడం సరి అయినది కాదని, సంవత్సరం నుండి కోత విధించిన రూపాయలు ప్లస్ సరియైన వేతనాలు వెంటనే వారికి చెల్లించాలని , ఇవ్వని ఎడల, కార్యదర్శి పుల్లయ్య పై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారిని అనిత తో పాటు ,యంపిఒ ఖాజా నసీరుద్దీన్ కార్యదర్శి పుల్లయ్య, విజయలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ డే, డయాబెటిస్ డే కార్యక్రమాలు

**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం చిల్డ్రన్స్ డే,డయాబెటిస్ డే కార్యక్రమాలు నిర్వహించారు. అందోలు అంగన్వాడి కేంద్రంలో 20 మంది విద్యార్థులకు ఫ్రూట్ జ్యూస్, స్లేట్లు , బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం డయాబెటిస్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక విశ్రాంత భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు 51 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. రవి శేఖర్ రెడ్డి, జిల్లా డయాబెటిస్ చైర్మన్ రామకృష్ణ, క్లబ్ మాజీ అధ్యక్షులు ఆర్. ప్రదీప్ గౌడ్, జి. ఆర్. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జీ. సంతోష్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సభ్యులు నవీన్, రవీందర్, ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణ గౌడ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ ఎంపీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో ఎంపీపీ ఎస్ పాటశాలలో బాలల దినోత్సవం శుక్రవారం నాడు ఘనంగా ఘనంగా నిర్వహించారు ఎంపీపీ ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా, విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాటలు, స్కిట్స్, కవితలు, నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. పిల్లలకు ప్రేరణనిచ్చే కథలు, చర్చలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తు. వారి ప్రతిభను వెలికితీయడానికి, ఆనందభరితమైన విద్యా వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని తెలిపారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు శ్రావణి శోభా తులసి, ఝాన్సీ , విశేషంగా కృషి చేశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పార్క్ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

## అక్రమంగా వేసిన రోడ్డుకు ట్రెంచ్ కొట్టిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పార్కులు అన్యక్రాంతానికి గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వేనెంబర్ 81,84 లోని ఎన్రిచ్ పార్కులో ఫెన్సింగ్ తొలగించి అక్రమంగా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయడంపై తక్షణ చర్యలు చేపట్టారు. కమిషనర్ బి.కిషన్ ఆదేశాలతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది జెసిబి తో ట్రెంచ్ కొట్టారు. ప్రభుత్వ స్థలాలు పార్కులను అనుమతులకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు చేసిన ఉపేక్షించేది లేదని టౌన్ ప్లానింగ్ సిబ్బంది హెచ్చరించారు. పార్క్ స్థలాల రక్షణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది రవి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడిలో చిల్డ్రన్స్ డే సందడి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ అంగన్‌వాడి కేంద్రంలో ప్రీప్రైమరీ విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రత్యేక టీచర్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. నెలవారీ కార్యకలాపాలు, పిల్లల అభివృద్ధి సూచికలు, టిఎల్ఎం తయారీపై నిపుణులు ప్రాయోగిక శిక్షణ అందించారు. అదే సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు. ముఖ్య అతిథి అనంతయ్య జ్యోతి ప్రదీపనం చేసి నెహ్రూ జయంతి పురస్కరించుకొని కేక్ కటింగ్ చేశారు. చిన్నారులకు, సిబ్బందికి అల్పాహారం, ఉపహారాలు పంపిణీ చేశారు. అనంతయ్య మాట్లాడుతూ, "పిల్లల ఎదుగుదలలో అంగన్‌వాడి సేవలు అమూల్యం, టీచర్ల పాత్ర అత్యంత కీలకం" అని వెల్లడించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విమల, అంగన్‌వాడి టీచర్లు, అనసూయ. మార్తమ్మ. విజయలక్ష్మి. వనిత. ప్రేమల. మాలతి. పద్మ భ్రమరాంబ. స్వప్న. వరలక్ష్మి. భ్రమరాంబ గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల పాటలు, ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



# రూం టు రీడ్

**మునిపల్లి మేజర్ న్యూస్:**




రూమ్ టు రీడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు రూం టు రీడ్ సంస్థ నుండి ఐఎంసి ఆర్ట్ కాంటెస్ట్ కార్యక్రమాన్ని మండలంలోని పెద్దగోపులారం స్కూల్ లో రూమ్ టు రీడ్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం తుకారం , ఎంఎన్ వో భాస్కర్ మాట్లాడుతూ లైబ్రరీ పుస్తకాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నాటకం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ ,ఉపాధ్యాయులు సత్యవాణి, జ్యోతి, కవిత,అనురాధ , వీరయ్య, రూమ్ టు రీడ్ లిటరసీ ఫెసిలిటేటర్ సంధ్య, పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**మునిపల్లి మేజర్ న్యూస్:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై శుక్రవారం నాడు మండలంలోని బుదేరా చౌరస్తాలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు.

**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి**

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం నాడు జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు మరియు కార్యదర్శి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా పండిత్ జవహార్ లాల్ నేహ్రు, డా"యస్.ఆర్. రంగనాథన్, మరియు సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల వేసి వారోత్సవాలను ప్రారంభం చేయడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ గ్రంథాలయంలో గ్రంథాలయాలను మంచి స్థితిలో వినియోగించుకోవాలని, ఇక్కడ చదువుకున్న వారు వివిధ విభాగాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించారని, ఇంకా ఏమైనా సహాయ సహకారాలు కావాల్సిన అధికారుల దృష్టికి తెచ్చినచో మరింత సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయిత రాజశేఖర్ రెడ్డి రచించిన " పర్సనాలిటి డెవలప్మెంట్ " పుస్తకము గ్రంథాలయానికి బహూకరించడం జరిగింది. బాలుర ఉన్నత పాఠశాల బాలురు వారి ఉపాధ్యాయులు నరేద్ర సార్ హాజరయ్యారు, సాహితీ పాఠశాల బాలికలు మరియు గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోబారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



### ఆటపాటలతో ఉత్సాహంగా

# పిల్లల దినోత్సవ వేడుకలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో రావుస్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలను ఆనందభరితంగా నిర్వహించారు. చిన్నారుల సందడి, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

డాన్స్ ప్రోగ్రామ్స్ ఆటలు పిల్లల సూపర్ ఎంజాయ్

ఉదయం నుండే విద్యార్థులు రంగురంగుల దుస్తులతో హాజరయ్యారు. డాన్స్ ప్రోగ్రామ్స్, ఆటపాటలతో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేకంగా బహుమతులు అందజేసి వారిని అభినందించారు.

స్వీట్లు, చాక్లెట్లతో

విద్యార్థులందరికీ స్వీట్లు, చాక్లెట్లు పంచిపెట్టి సంతోషాన్ని రెట్టింపు చేశారు. టీచర్లు, స్కూల్ స్టాఫ్‌తో కలిసి చిన్నారులు ఆనందంగా రోజంతా సంబరాలు జరుపుకున్నారు. చిల్డ్రన్స్ డే పిల్లల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడుతుంది ప్రిన్సిపాల్ నిఖిల్ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నిఖిల్ మాట్లాడుతూ“చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల శారీరక-మానసిక వికాసానికి ఎంతో ముఖ్యం. యాక్టివిటీస్ కూడా విద్యలో ఒక భాగమే. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తాయి” అని అన్నారు.

టీచర్స్ స్టూడెంట్స్ కలిసి ఆనందోత్సాహంగా వేడుకలు

పాఠశాల టీచర్లన్నీ కలిసి చిల్డ్రన్ డేను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పిల్లల హర్షధ్వానాలతో పండుగ వాతావరణం నెలకొంది

# దాతృత్వ స్ఫూర్తిని చాటిన గీతం బీ-స్కూల్ విద్యార్థులు




**పటాన్ చెరు మేజర్ న్యూస్..**

బాలల దినోత్సవాన్ని శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదు విద్యార్థులు వినూత్నంగా నిర్వహించారు. ప్రతి యేడాది మాదిరే, ఈసారి కూడా ‘జాయ్ ఆఫ్ గివింగ్’ (ఇవ్వడంలోనే ఆనందం) పేరిట నల్లగండ్లలోని శిశు మంగళ్ అనాథాశ్రమ విద్యార్థులను గీతంకు ఆహ్వానించి, రోజంతా వారిలో ఉత్సాహాన్ని నింపడమే గాక, దయ, దాతృత్వ స్ఫూర్తిని చాటారు. వారిలో కొంగొత్త ఆశలను రేకెత్తించారు. శిశు మంగళ్ కు చెందిన ముగ్గురు స్వచ్ఛంద సేవకుల నేతృత్వంలోని 47 మంది బాలలను ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గీతం ప్రాంగణానికి ఆహ్వానించి, వారితో కలిసి ఆనందంగా, వినోదాత్మకంగా, అర్థవంతమైన కార్యక్రమాలతో రోజంతా గడిపారు. ఆ బాలల కోసం ఆకర్షణీయమైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఎంబీఏ విద్యార్థులు నిర్వహించారు. తాము అనాథలం కాదు, మనకోసం ఎందరో ఉన్నారనే ఐక్యతా వాతావరణాన్ని సృష్టించడమే గాక, వివిధ పోటీలలో గెలుపొందిన వారందరికీ ఆకట్టుకునే బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎంబీఏ విద్యార్థులలో సానుభూతి, సామాజిక బాధ్యత, నాయకత్వం యొక్క విలువలను పెంపొందించడానికి తోడ్పడింది. వారు తమ ఆదర్శనీయమైన పనులు, సంభాషణల ద్వారా సానుకూలతను ప్రేరేపించడమే గాక, సమాజాభివృద్ధికి గీతం యొక్క నిరంతర నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావుబీ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మబీ బీ-స్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పాల్గొని, విద్యార్థుల చొరవను ప్రశంసించారు. ఇంత మంచి సంప్రదాయాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నందుకు అభినందించారు. కీలకమైన నాయకత్వ లక్షణం- కరుణ యొక్క ప్రాముఖ్యతను వారు ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ ‘జాయ్ ఆఫ్ గివింగ్’ కార్యక్రమాన్ని జీఎస్ బీ అధ్యాపకురాలు డాక్టర్ నాగప్రియ, విద్యార్థి నిర్వాహకులు దీక్ష, షేక్ అంజుమాతో కలిసి సమన్వయం చేశారు. బాలల సంక్షేమం, విద్య పట్ల గీతం యొక్క అచంచలమైన అంకితభావంలో భాగంగా, శిశు మంగళ్ బాలలందరికీ స్వెట్టర్లు, స్టేషనరీ, టీ-షర్టులను పంపిణీ చేశారు. దీనికి అదనంగా, విద్యార్థులు, అధ్యాపకులు కలిసి సమిష్టిగా లక్ష రూపాయలను విరాళంగా అందించారు. ఇది అర్థవంతమైన, స్థిరమైన సమాజ కార్యక్రమాల ద్వారా యువ జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయాలనే గీతం లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది.



## రాయికోడ్ లో జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం నాడు కాంగ్రెస్ నాయకులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకొని పార్టీ కార్యకర్తలు విజయోత్సాహంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా స్పష్టమైంది. రాబోయే , స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు విజయానికి తోడ్పడిన ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కాలనీ సమస్యలు పరిష్కరించిన అధికారులకు సన్మానం

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు బీసీ కాలనీకి చెందిన కాలనీ ప్రజలు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ ను కలిసి మొక్కను బహుకరించి ఘనంగా సన్మానించారు. గత కొన్ని ఏళ్లుగా కాలనీలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం చూపిన చొరవను ప్రశంసిస్తూ కాలనీ ప్రస్తుత అధ్యక్షులు మాజీ అధ్యక్షులు స్థానికులతో కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా సహకరించిన యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, కాలనీ అధ్యక్షుడు, ప్రజలు పాల్గొన్నారు.

## గణపతి షుగర్ పరిశ్రమలో సీడీసీ చైర్మన్ ప్రత్యేక పూజలు

ఉసంగారెడ్డి ఫసల్ వాదిలోని గణపతి షుగర్స్ పరిశ్రమలో చెరుకు క్రషింగ్ ను ప్రారంభించిన యాజమాన్యం, %జణజ%చైర్మన్ రాంరెడ్డిరైతు సంఘాల నాయకులు స్థానిక రైతులతో కలిసి ప్రత్యేక పూజలతో హోమం జరిపించి క్రషింగ్ ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతు గణపతి షుగర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్లో ఈసంవత్సరం నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. టన్నుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రూ. 3826 ప్రకటించామని, 40కిలోమీటర్ల పైన వెహికల్ ట్రాన్స్ పోర్ట్ చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు, వారు తెలిపారు ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు రైతులు పాల్గొన్నారు....



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం.

## అమీన్ పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు.



**అమీన్ పూర్ మేజర్ న్యూస్.**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారం అమీన్ పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఫలితాలు వెలువడిన వెంటనే పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి, పరస్పరం మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షోద్వేగాల్లో మునిగిపోయి నేతలను అభినందించారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఏకతాటిపై నిలిచి, సమిష్టిగా ప్రచారం జరపడం పార్టీ విజయానికి దోహదపడిందని నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఅవకాశం వచ్చిన ప్రతి చోట ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వేల్యుయేషన్‌లో నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని వెల్లడించారు. నవీన్ యాదవ్ విజయం కూడా ఆ విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఈ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని పెంచాయని, అదే ఈ ఎన్నికల్లో స్పష్టమైందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నే రవీందర్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్, రాజేష్ చారి, లక్ష్మణ్,గోపాల్ రెడ్, మల్లేష్ యాదవ్, బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, రాంచేదర్ రెడ్డి, లక్ష్మణ, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ పెద్ద లక్ష్మణ అమీడ్ చుక్క రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్ , వెంకట్,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పాట ఆవిష్కరణ...

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



అయ్యప్ప స్వామి దర్శనం కోసం పాదయాత్ర చేస్తున్న భక్తుల కోసం వెలిమెల గ్రామానికి చెందిన శ్రీ ధర్మశాస్త మ్యూజికల్ టీం రూపొందించిన గరుకు రోడ్డు పాటను BRS నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు...%దీఎజూ% అయ్యప్ప మహాదేవలయ ప్రాంగణంలో ఆలయ పూజారులు, భక్తుల సమక్షంలో ఈ పాటను ఆవిష్కరించారు. వెలిమెల గ్రామానికి చెందిన RK ఫౌండేషన్ వ్యవస్థాపకులు BRS యువ నాయకులు రాజ్ కుమార్ సౌజన్యంతో రూపొందించిన ఈ పాటను గాయకుడు రాము అద్నాన్ పాడగా, నడిమింటి లిఖిత్ రచించగా, హానీ మాస్టర్ సంగీతాన్ని అందించారు. శబరిమల కు పాదయాత్ర చేసే భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులను పాటలో చక్కగా స్వర పరిచారు అని గూడెం మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్ ను అభినందించారు...కార్యక్రమంలో...గోవింద్, ప్రవీణ్, అమర్, రమేష్, కిరణ్, రామ్ మహేష్, వంశి పాల్గొన్నారు

# నవీన్ యాదవ్ గెలుపై హర్షాన్ని వ్యక్త పరచిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి నియోజకవర్గం, సదాశివపేటకు చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు ఈ ఉపఎన్నికల్లో బి.ఆర్.యస్ అభ్యర్థి మాగంటి సునితపై భారీ మెజారిటీతో గెలు పొందిన సందర్భంగా వారికి సంగారెడ్డి నియోజక వర్గ ప్రజలందరి తరపున హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ విజయం కాంగ్రెస్ పార్టీ విజయమని అన్నారు. మన ప్రియతమ ముఖ్య మంత్రి గారు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల ప్రతి ఫలాలు ప్రజలకు అందుతున్నటువంటి తరుణంలో ఈ గెలుపు చారిత్రాత్మకమైనదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలకు ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు గాను, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రభుత్వసంక్షేమ ప్రతి ఫలాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ఇట్టి ఉపఎన్నికలో కృషి చేసినటువంటి నాయకులకు, కార్యకర్తలకు, సామాన్య ప్రజానీకానికి, ఓటరు మహాశయులందరికి వారి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మన అధినేత గౌ.ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాలను సునాయసంగా సాధించవచ్చని ఇట్టి విజయ సందర్భంగా సందర్భంగా తెలియపరిచారు. ఇట్టి సమావేశంలో తాలెల్మ రాము, ఆనంద్, రాగం అనిల్, పిట్టల రమేష్, తిర్మల్, మల్లేష్, హన్మంతు, అఖిల్, సోమ శంకర్, బండి రాజు, బంటు రవి, రాములు, విష్ణు, నర్సింలు, షకీల్, అంజి గౌడ్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని గణేషపూర్ శివారులో శ్రీ స్వామినారాయణ్ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ లో శుక్రవారం నాడు చిల్డ్రెన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ కార్యక్రమాలు, విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నాయి. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవితం, సేవలపై విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. అంతకు ముందు స్కూల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ తివారి, వైస్ ప్రిన్సిపాల్ పోరెడ్డి విజయ్ నెహ్రూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంగయ్య కూతురి ఎంగేజ్మెంట్ వేడుకకు శుక్రవారం హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి, మాజీ సర్పంచులు ఈశ్వర్, బాబ్య నాయక్, నవ పటేల్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పై పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆదేశానుసారంగా అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ..ఉప ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్కు మరోసారి నమ్మకం నవీన్ కు మద్దతు స్పష్టం. కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో ప్రచారం బలంగా సాగిందని ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ లో అభివృద్ధి భద్రత రవాణా సమస్యలపై స్పష్టమైన హామీలు ప్రజలను ఆకర్షించాయి అని అన్నారు. ప్రాంతీయ యాదవ సమాజం భరోసా ఓటు, నవీన్ విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో సుధాకర్ యాదవ్, మన్నె రవీందర్ రమేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ ప్రవీణ్ రాజేష్ చారి లక్ష్మణ్ గోపాల్ రెడ్డి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ పాఠశాలలో ఎకో బజార్..




**దుబ్బాక మేజర్ న్యూస్:..**

తెలంగాణ ఆదర్శ పాఠశాల లచ్చపేట లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు.పేరెంట్స్ మీటింగ్ సందర్బంగా సమాజ అవగాహన కార్యక్రమం లో భాగంగా ఎన్ జి సి క్లబ్ ఆధ్వర్యంలో ఏకో క్లబ్ ఆక్టివిటీస్ లో భాగంగా ఏకో క్లబ్ ఇంచార్జ్ రాదారి నాగరాజు ఆధ్వర్యంలో 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు చేత ఎకో బజార్ నిర్వహించారు. ఇందులో భాగంగా పర్యావరణ హితమైన వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. వీటిలో వివిధ రకాలైన సహజ రంగులు సబ్బులు పెన్స్ పెన్సిల్స్ టూత్ బ్రష్ మిల్లెట్స్ ఆధారిత ఉత్పత్తులు ఎల్ ఈ డి బల్బులు ఉపయోగం సోలార్ ఆదారిత విద్యుత్ పై అవగాహనా నిర్వహించడం మొదలైన ఉత్పత్తులకు సంబంధించిన 12 స్టాల్స్ ఏర్పాటు చేశారు, చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానం పొడి తడి చెత్తలను వేరు చేసే పద్ధతి విద్యార్థుల స్వయంగా తయారు చేసిన జనుము కాటన్ సంచులను మిల్లెట్స్ తో తయారు. చేసిన తీపి పదార్థాలను ప్రదర్శనలో అమ్మకానికి పెట్టారు. విత్తన బంతుల తయారు వ్యర్థాల నిర్వహణ గూర్చి అవహేళన నిర్వహణ ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులు ఎక్కువ బజార్లో స్టాల్స్ ను సందర్శించారు. విద్యార్థులు సహజ ఉత్పత్తుల ప్రాధాన్యతను వాటిని ఉపయోగించవలసిన అవసరాన్ని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు స్టాల్స్ ను సందర్శించి విద్యార్థులు తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేశారు. ప్రదర్శన తర్వాత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ బుచ్చిబాబు మాట్లాడుతూ ఎకో బజార్ నిర్వహించడం వల్ల విద్యార్థులు పాఠశాలలో మాత్రమే కాకుండా ఇంటి వద్ద కూడా పర్యావరణహిత వస్తువులను ఉపయోగిస్తారని తద్వారా తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్టాల్స్ గైడ్ టీచర్స్ గా ఉపాధ్యాయనీ జ్యోతి సుమన్ లత కల్పన కళ్యాణి మంగ రాజు శ్రీనివాస్ లు వ్యవహారించారు. ఉపాధ్యాయులు మదన్ మోహన్ నరేష్ రవి సాయి కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ లో విద్యార్థులు సెల్ఫీ తీసుకొని పర్యావరణ ప్రచారం చేస్తామని తెలిపారు.

## మండల కేంద్రంలో ,కాంగ్రెస్ పార్టీ సంబరాలు.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు .జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, నవీన్ కుమార్ యాదవ్, విజయం సాధించిన సందర్భంగా! ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. . ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మద్యం అమ్మితే కఠిన చర్యలు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**



ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ శ్రీను ఎస్ఐ రాజేష్ లు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని రాగాపూర్ చౌరస్తా వద్ద వెంకట సాయి రెస్టారెంట్ లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయించిన యజమానిపై మండల పంచాయతీ ఆఫీసర్ రజిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి ల సమక్షంలో కేసు నమోదు చేసి రెస్టారెంట్ ను సీజ్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు తరచూ తనిఖీలు చేస్తున్నామని ఎవరైనా అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు జరిపితే మద్యం తాగిన వారిపై అమ్మిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం ప్రజాపాలన కు నిదర్శనం

**మర్కుకు మేజర్ న్యూస్ :**



జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడం పట్ల ఎర్రవెల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చారు. మర్కుక్ మండలంలోని మాజీ సీఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ గెలుపు పట్ల సంబరాలు చేసుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండేళ్ల ప్రజా పాలన ప్రజా ప్రభుత్వానికి ఈ గెలుపే నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి,వెంకటరెడ్డి, రాములు, గోపిరెడ్డి రామచంద్రారెడ్డి, రఘుపతి రెడ్డి, బాల్ నర్సయ్య,స్వామి, రమేష్,భాస్కర్, బాబు తదితరులున్నారు



## బీసీ బిడ్డకు పట్టం కట్టిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు.

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



చేర్యాల : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల శుక్రవారం చేర్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ సీనియర్ నేత, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య లు మాట్లాడుతూ. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అని మిత్ర పక్షాల ఐక్యతే మా బలం రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీపీఐ పార్టీ మద్దతు ఇచ్చి గెలుపు కోసం కృషి చేసిందని తెలిపారు. ఈ స్నేహం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటూనే, అవసరమైనప్పుడు నిర్మాణాత్మక సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికల గెలుపు మతోన్మాద బిజెపి, అవినీతికర బీఆర్ఎస్ కు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాపాలనే విజయం సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చింతల మల్లేశం, ఆరే సాయిలు, కొలిపాక వెంకటయ్య, సిపిఐ మండల నాయకులు నంగి కనకయ్య, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, ఎగుర్ల ఎల్లయ్య, శ్రీరామ్ మహేష్, ఎండి.జహులామద్దీన్, పాక నవీన్, రమేష్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం..

**దుబ్బాక మేజర్ న్యూస్:.**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో స్వయంపారిపలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. విద్యా బోధన చేయడంలో ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారో ఈరోజు తెలుసుకున్నామని, గురువుల మాటలు వింటే లక్ష్యాన్ని అందుకోవచ్చని పలువురు విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కలెక్టర్ గా సాయి క్రిష్ణ, అర్ సివో గా మూర్తి



లక్ష్మినర్సింహ రెడ్డి, ప్రిన్సిపాల్ గా విక్రమ్ వ్యవహారించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగలత ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

సూర్య



# బడి భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే



## మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

**కొండపాక మేజర్ న్యూస్.**

... పాఠశాలలో విద్యార్థులు బాగుపడాలంటే ఉపాధ్యాయుల చేతిలోనే భవిష్యత్తు ఉందని కొండపాక మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బాలల దినోత్సవం అని మండలంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలచే కార్యక్రమాలు నిర్వహించారు దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాన్ని శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు విద్యార్థులకు ఆటలు పోటీలు అదేవిధంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాలలో విద్యార్థులు సరిపడా ఉపాధ్యాయ సిబ్బంది ఉందని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు మానసికంగా ఉల్లాసానికి దోహదపడతాయని చదువుతో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం లక్ష్మి యాదగిరి జ్యోతి ప్రియా గిరి కిషన్ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సభ్యులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ బీజేపీ పార్టీలకు జూబ్లీహిల్స్ ఫలితాలు చెంపపెట్టు......

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ....చెన్నై భూపాల్ గౌడ్.....



**మిరుదొడ్డి,మేజర్ న్యూస్.......**

బిఆర్ఎస్ బీజేపీ పార్టీలకు జూబ్లీహిల్స్ ఫలితాలు చెంపపెట్టు లాగా ప్రజలు తీర్పును ఇచ్చారు అని మిరుదొడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల సుదర్శన్, సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు అయ్యిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు అని అన్నారు. క్గాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ బీజేపీ పార్టీలు ఒక్కటే అని బిఆర్ఎస్ బీజేపీ బంధాన్ని ప్రజలు ఇప్పటికైనా గుర్తించారు అని అన్నారు. జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై మరింత భాద్యత పెరిగింది అని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తాం అని అన్నారు. మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను ప్రజలు అశీర్వదించాలి అని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాయి అని అన్నారు. సన్న బియ్యం కొత్త రేషన్ కార్డుల పంపిణీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది అని అన్నారు. కెసీఆర్ ఫాం హౌజ్ కు కారు గ్యారేజీకి ప్రజలు పరిమితం చేశారు అని అన్నారు. తెలంగాణలో పువ్వు పార్టీ వికసించకుండానే వాడిపోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి సురేష్, నేరండ్ల భూమాగౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు పది రోజుల నుండి రోడ్డుపైన వరదల ప్రవహిస్తున్న ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తైనా చూడకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కుకునూరుపల్లి మండలం మేదినీపూర్ గ్రామంలోని నల్లబీమా హెూటల్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై పది రోజుల నుండి రోడ్డుపైన వృధాగా ప్రవహిస్తుంది. గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు సరిగ్గా నిండక నీటి కష్టాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజీ పనులను చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# చేర్యాలలో మొక్కజొన్న సాగు,పంట పెంపు కై అవగాహన కార్యక్రమం.

**చేర్యాల మేజర్ న్యూస్ ...**



చేర్యాల మండల కేంద్రలో శుక్రవారం రోజున ఐఐఎంఆర్ జాతీయ మొక్కజొన్న పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో మొక్కజొన్న సాగు, అధిక దిగుబడులు, పంట పరిధి పెంపు,విత్తనాలు ఉత్పత్తికై పెంపునకు E-20 అవగాహన సదస్సును నిర్వహించారు . మొదటగా చేర్యాల రెవెన్యూ పరిధిలోని మొక్కజొన్న వేసే రైతులను 50 మందిని ఎంపిక చేసారు. రైతులకు ఉచితంగా 50 ఎకరాలకు గాను 100 ప్యాకెట్లు సరఫరా చేసారు . మొక్కజోన్నలో ఐఐఎంఆర్ కంపెనీ వారి డి.ఎం.హెచ్.ఆర్-1308 , పయోనిర్, రాశి, కంపెనీలు బహుళ జాతి కంపెనీల విత్తనాలు సరఫరా చేయడం జరిగింది. వీటి ద్వార రైతులు అధిక దిగుబడులు పొంది ఆర్థికంగా వృద్ధి చెందడం జరుగుతుందని సూచించారు . ప్రస్తుతం విత్తన ఉత్పత్తి మొక్కజొన్నపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ చేయడం జరిగింది అని తెలిపారు .ఇది ప్రస్తుతం 70 జిల్లాలు 15 రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు చేయడం జరుగుతుంది తెలిపారు . ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కృష్ణ, పిఎస్ సిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఐఐఎంఆర్ సైంటిస్టులు డాక్టర్ సునీల్, డాక్టర్ శ్రీలత, డివిజన్ వ్యవసాయ అధికారిని (ఎడిఏ) రాధిక , ఏవో భోగేశ్వర్, ఏఈఓ రవళి, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**చేర్యాల మేజర్ న్యూస్ ..**

చేర్యాల :- నవంబర్ 14 భారత మాజీ ప్రధాని నెహ్రూ గారి జయంతి సందర్భంగా చేర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుల దాసరి శ్రీకాంత్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడేపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ ,మాజీ కౌన్సిలర్లు ఆడేపు నరేందర్ , పచ్చిమడ్ల సతీష్ గౌడ్ ,చెవిటి లింగం, బందెల మహిపాల్ రెడ్డి, అంబాల రాము గౌడ్, పోతుగంటి ప్రసాద్, చింతల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, ఖాత శ్రీనివాస్, గుడాల శ్రీనివాస్, జిల్లా రాజేశం బండి శ్రీనివాస్, అందే నాని, తుమ్మలపల్లి సంతోష్ ,తాడెం రమేష్, నీలం వినయ్ ,పోతు రాజు, ఎండీ నాజర్, ఎండీ ఖలీం పాషా ,బుట్టి బిక్షపతి ,బోదాసు నాగేంద్రబాబు, తీగుళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:...**

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర కోసం వారు చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం వారు తీసుకొచ్చిన విధానాలు చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్ కడవెరుగు నాగరాజు ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం ఉపాధ్యక్షులు పల్లె అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి బాల్తే వెంకటేశం బొమ్మెర శ్రీధర్ ఉత్తం నరేష్ జీడిపల్లి రమేష్, బోయిని పరశు రాములు మారి దుబ్బరాజు తిప్పనబోయిన స్వామి తిప్పనబోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ, పల్లె దేవానంద్ అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు పట్టం...

## జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్...



**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:...**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన విజయం దక్కడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో నవీన్ యాదవ్ విజయాన్ని నాయకులు కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభ్యర్థులను ప్రకటించే వరకు ముందంజలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు టికెట్ ప్రకటించిన తరువాత వెనుకబడిందని తెలిపారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్తశుద్ధికి ప్రజలు స్పందించి ఆదరించి బీసీ వాదాన్ని బలపరిచారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ ముందు వరకూ మేమే గెలుస్తున్నాం అని చెప్పి పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం వారి ఓటమిని ముందుగానే అంగీకరించినట్టే అయిందని తెలిపారు. సోషల్ మీడియాలో చేసిన అసత్య ప్రచారాలు ప్రజలను మభ్యపెట్టలేకపోయాయి అని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి ప్రజా పాలన పట్ల నిబద్ధత చూపుతున్న కాంగ్రెస్‌ను నమ్మారని అందుకే విజయం ఖరారైందని పాతూరి వెంకటస్వామి గౌడ్ ఏలూరి కమలాకర్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్ మాజీ సర్పంచ్ పెరిక మధు మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్ కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్ కడవెరుగు నాగరాజు ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం ఉపాధ్యక్షులు పల్లె అనిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి బాల్తే వెంకటేశం బొమ్మెర శ్రీధర్ ఉత్తం నరేష్ జీడిపల్లి రమేష్ బోయిని పరశురాములు మారి దుబ్బరాజు తిప్పనబోయిన స్వామి తిప్పనబోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ పల్లె దేవానంద్ అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

# జవహర్లాల్ నెహ్రూ జయంతి ఘనంగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు .

**గజ్వేల్ మేజర్ న్యూస్ ....**



కొడకండ్ల.ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ప్రత్యేక కార్యక్రమాలు, ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ"పిల్లలు దేశ భవిష్యత్తు. వారి ప్రతిభను వెలికితీయడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు రహేళ్ల, కల్పన, ఏ ఏ పి సి చైర్మన్ కళ్యాణి తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జయకేతనం..

**దుబ్బాక మేజర్ న్యూస్**



దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల అనుసారంగా స్థానిక దుబ్బాక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. రానున్న స్థానిక సంస్థగత ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ దుబ్బాక పట్టణ అధ్యక్షులు నర్మెట యేసు రెడ్డి మండల అధ్యక్షులు కొంగరి రవికాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుపార్టీ నాయకులుయూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

**కుకునూరుపల్లి మేజర్ న్యూస్.**



ఉమ్మడి మెదక్ జిల్లాలో 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలు నిర్వహించారు. క్రీడాభిభాగంలో టేబుల్ టెన్నిస్ అండర్ 17 మరియు అండర్ 14 బాల బాలికల క్రీడల్లో కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన గౌతమ్ కుమార్ ద్వితీయ స్థానంలో భరద్వాజ్ తృతీయ స్థానంలో జీషన్ ఆలీ ఎంపికయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా తరఫున పాల్గొంటారు. మరియు అండర్ 14 బాలికల విభాగంలో భానుప్రియ రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో ఎంపిక అయ్యారని ఎంఈఓ బచ్చల సత్తయ్య పిడి క్యాతం రాజకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు.

**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల :-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచినందున చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి, సంబరాలు చేసారు .కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రజాపాలనకి పట్టం కట్టారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో,చేర్యాల డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి యాదవ్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ ,మాజీ కౌన్సిలర్లు ఆడెపు నరేందర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ ,చెవిటి లింగం, బందెల మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం ,అంబాల రాము గౌడ్ ,పోతుగంటి ప్రసాద్, చింతల మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, ఖాత శ్రీనివాస్ ,గుడాల శ్రీనివాస్, జిల్లా రాజేశం, బండి శ్రీనివాస్, అందె నాని, తుమ్మలపల్లి సంతోష్, తాడెం రమేష్, నీలం వినయ్, పోతు రాజు, ఎండీ నాజర్, ఎండీ ఖలీం పాషా, బుట్టి బిక్షపతి ,బోదాసు నాగేంద్రబాబు, బబ్బూరి దినేష్, గుడాల శ్రీనివాస్, జిల్లా రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు బ్రహ్మరథం పట్టిన ఓటర్లు

## - మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**గజ్వేల్ మేజర్ న్యూస్.,**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు నిదర్శనంగా జూబ్లీహిల్స్ ఎన్నికల విజయం నిలుస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మొనగారి రాజు తో కలిసి శుక్రవారం గజ్వేల్ పట్టణంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కులం, మతం పేరిట రాజకీయాలు చేసిన బిజెపికి తగిన బుద్ధి చెప్పినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా గత ఎంపీ ఎన్నికల్లో సుమారు 70 వేల ఓట్లు సాధించిన బిజెపి ప్రస్తుతం డిపాజిట్ కోల్పోయిందని విమర్శించారు. బిజెపి ఓట్లన్నీటిని బిఆర్ఎస్ పార్టీకి డైవర్ట్ చేయగా, ఆ కుట్రలను జూబ్లీహిల్స్ ప్రజలు గుర్తించి తగిన శాస్తి చేసినట్లు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ గెలుపు అంకితం కాగా, రోజురోజుకు బిఆర్ఎస్ క్షీణిస్తోందని ఎద్దేవా చేశారు. కేవలం డబ్బులు నమ్ముకుని గత పది ఏళ్లపాటు రాజకీయాలు చేసిన ఆ పార్టీకి రేవంత్ రెడ్డి చుక్కలు చూపిస్తుండగా, తాను చేసిన పాపాలతో వణికిపోతున్న కెసిఆర్ బయటకు రాని దుస్థితి నెలకొందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని, తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో చేపట్టిన పథకాల సద్వినియోగంతో నవీన్ యాదవ్ గెలుపు సాధ్యపడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నక్క రాములు గౌడ్ సుఖేందర్ రెడ్డి శివారెడ్డి గాడిపల్లి శీను జహీర్ శివులు లక్ష్మారెడ్డి అజ్గర్ జూపల్లి లక్ష్మణ్ బాలా గౌడ్ అరుణ్ కొడకండ్ల బాలు అజీమ్ తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల్లో రెండు టెండర్లు ఖరారు



**9లక్షల 95 వేల ఆదాయం**

**మిగతావన్నీ వాయిదా**

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ఏడుపాయల మహా జాతరను పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన టెండర్లలో రెండు మాత్రమే ఖరారు అయ్యాయి. మిగతావి వాయిదా పడ్డట్లు ఆలయ నిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మాఘ అమావాస్య, శివరాత్రి జాతర ఆ తర్వాత కాలం కోసం నిర్వహించిన 9 టెండర్లలో రెండు మాత్రమే ఖరారు అయ్యాయి. ఇందులో తలనీలాలు రూ. 8.80 లక్షలు, పాద రక్షల స్టాండ్ రూ. 1.15 లక్షలకు ఖరారు అయ్యాయి. మిగతా కొబ్బరి కాయలు, ఒడిబియ్యం, పూజా సామాగ్రి, కొబ్బరి ముక్కలు, ఎక్జిబిషన్ ఏర్పాటు, దేవ స్థానం వద్ద ఫోటోలు తీయుట, టెంట్ హౌజ్ నిర్వహించుట కోసం నిర్వహించిన టెండర్లు అనుకూల పాట రాక పోవడంతో వాటిని, వాయిదా వేసినట్లు కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కుపై టెండర్లు నిర్వహించడం వల్ల స్థానికులు కార్యనిర్వహణాధికారితో వాగ్వాదానికి దిగారు. ఈ హక్కునాగ్సాన్పల్లి పని బాటల వారికి వస్తుందని బహిరంగ టెండర్ నిర్వహించ వద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది సూర్య శ్రీనివాస్ ప్రతాపరెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలి.




**డిడబ్ల్యుఓ హేమ భార్గవి**

**నర్సాపూర్ మేజర్ న్యూస్**

.మెదక్ జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హేమభార్గవి తెలిపారు. శుక్రవారం కౌడిపల్లిలోమండల కేంద్రములోనీ రైతు వేదికలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిడబ్ల్యుఓ హేమ భార్గవి ముఖ్యఅతిథిగా హాజరుకాగా డిఎల్ఎస్ఓసాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిడబ్ల్యుఓహేమ భార్గవి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అంగన్వాడి, ఆశ, పంచాయతీ కార్యదర్శి, డ్వాక్రా మహిళల కమిటీ పక్కగా పనిచేయాలన్నారు. 18ఏళ్ల లోపు బాలికల జాబితా తయారుచేసి ఎవరు ఏం చేస్తున్నారో గమనించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ముద్దలు చదువు మానేస్తే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చదివించేలా కృషి చేయాలనీ, స్వయం ఉపాధి అవసరమైన శిక్షణ సైతం ఇవ్వాలన్నారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. అనంతరం చిన్నపిల్లలను తొట్టెలో వేసి బారసాల నిర్వహించారు. అనంతరం రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీత, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ రామారావు, డాక్టర్ ఫెర్నాజ్, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు కమర్ సుల్తానా, లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ సుశీల, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు ఐకెపి మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఘనంగా బాలల దినోత్సవం...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

చాచా గారికి రోజా ఇష్టం పిల్లలందరికీ చాచా ఇష్టమని అందుకే నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటున్నామని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు... శుక్రవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేట లోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు.. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక పైన చిన్నారులు డాన్సులు చేస్తూ అబ్బురపరిచారు... వివిధ పాటల పైన చేసిన నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.. చిన్నారులు చేసిన డ్యాన్సులను చూసి అభినందించారు.. ప్రీ ప్రైమరీ దశలోనే అద్భుతమైన కార్యక్రమం నిర్వహించడం హర్షదగ్గ విషయమని తల్లిదండ్రులు అన్నారు.. అబాకస్ ట్రైనర్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ అబాకస్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోని జాతీయస్థాయిలో ర్యాంకు సాధించి పాపన్నపేట మండలానికి పేరు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిటలా కృప్ప .. సుమన్. ఉపాధ్యాయులు జ్యోతి రాజ్, విలాస్, షీలా, అపూర్వ, పల్లవి, అనురాధ, అశ్విని, దుర్గ, విజయ, ప్రియాంక, గౌతమి, నిర్మల, సునీత, స్రవంతి, కృష్ణవేణి, రేణుక, సుజాత, వనజ ,.వసుంధర. ఇందిరా .కృష్ణ. పి ఈ టి ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు స్వయ%శీ% పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అలరించారు స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి %చీ%. శిరీష గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా తమ తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా %ణ%. శోభారాణి, %ణజూ% ఖసీఫా గా, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

# నైతికంగా బీఆర్ఎస్ పార్టీ దే గెలుపు

**నర్సాపూర్ మేజర్ న్యూస్ ...**

.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలు చేసి ఇతర నియోజకవర్గాల నుండి వారి యొక్క వ్యక్తులను రప్పించి దొంగ ఓట్లను వేయించి పోలీసులను హిస్టారీతిగా వాడుకొని, రాజ్యాంగ విరుద్ధంగా ఎన్నికలు జరిగాయనీ అసలు నైతికంగా బీఆర్ఎస్ పార్టీ దే గెలుపనీ కౌడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్ ఆరోపించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌడీలుగా ఓటర్లను భయపెట్టి ఓటు వేయించుకోవడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ప్రక్రియ జరగడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. నైతికంగా బిఆర్ ఎస్ పార్టీ విజయం సాధించింది సార రామగౌడ్ అన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సభ్యత్వ నమోదు

## మెదక్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల పురం అధ్యక్షులు జంగం నాగేష్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు శ్రీ జంగం నాగేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని నర్సింగి చేగుంట మండలం లో పంచాయతీ కార్యదర్శుల సభ్యుల సభ్యత్వ నమోదు విషయమై సమావేశం నిర్వహించడం జరిగినది. జిల్లా సర్పంచుల పురం అధ్యక్షులు నగేష్ అన్నారు ఇట్టి సమావేశంలో నర్సింగి మండలం లో నూతనంగా నియామకం కాబడిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకషలు తెలపడం జరిగినది. పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సంఘం TPSDF (TNGO) అని, తెలంగాణ రాష్ట్రంలోనే జూనియర్ పంచాయతీ కార్యదర్శి అనే పదం లేకుండా చేయడంలో TPSDF కృషి చాలా ఉంది అని పేర్కొన్నారు. అలాగే ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమస్యను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామని పేర్కొనడం జరిగినది. భవిష్యత్ లో కూడా పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయుటకు సంసిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగినది.పంచాయతీ కార్యదర్శుల పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది ఇట్టి సమావేశంలో పాల్గొన్న వారు... ఎన్జీవో ప్రచార కార్యదర్శి ముత్యాల నర్సింలు, మరియు టీ పీఎస్డిఎఫ్ కోశాధికారి విజయ్ పాల్ గారు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీధర్ బొజ్జ మరియు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సమావేశం లో పాల్గొని సభ్యత్వాలను పొందడం జరిగింది... ప్రచార కార్యదర్శి - కుంచెం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**రేగోడు మేజర్ న్యూస్:**

పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏవో రాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం రేగోడు మండలం ఆర్. ఇటిక్యాలలో కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పత్తిని దళారులకు అమ్మ వద్దని సిసిఐ కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. పత్తి దిగుబడిపై రైతులను అడిగి ఏవో తెలుసుకున్నారు .ఈయన వెంట ఏఈఓ మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని తిరుమలాపూర్ చెరువులో మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన నీరుడి అనిల్ (29) అనే యువకుడు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.. శుక్రవారం పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బూరుగుపల్లి గ్రామానికి చెందిన నీరుడి అనిల్ గురువారం పెద్ద శంకరంపేటలో సంత కావడంతో డబ్బుల విషయంలో తన తండ్రితో గొడవ పడడం జరిగిందన్నారు.. ఆవేశంలో అనిల్ తిరుమలాపూర్ చెరువు కట్ట వద్దకు వెళ్లి చెరువులోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారని వివరించారు.. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.. తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు..

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

బాలల దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని అంగన్వాడీ కేంద్రాలలో.. పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాల ల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.. పేటలోని పూసల గల్లీలో 9వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సరళ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి పలు బహుమతులను అందించారు.. జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు... ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో నిజాంపేటలో సంబరాలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం బంజారాహిల్స్ బై ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టపాకాయలు పేల్చి సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ నిజాంపేట కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటాపూర్ కె గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు పంజా మహేందర్,నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,రవీందర్ రెడ్డి,సామల మహేష్, చిన్న అంజాగౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజు నాయక్, భూమా గౌడ్, మధుసూదన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, కాశ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో సంబరాలు..

**టేక్మాల్ మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శుక్రవారం జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టపాకాయలు పేల్చి సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరని రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలందరికీ టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఎప్పుడు ప్రజల్లోనే ఉంటుంది ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వారికి అందవలసిన సంక్షేమ పథకాలు ఎల్లవేళలా అందేలా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టేక్మాల్ మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో తమ తమ విద్యార్థులను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ కి ఎప్పుడు తోడుగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు కార్యక్రమంలో మల్లారెడ్డి సత్యం సాగర్ కిషోర్ లక్ష్మీనారాయణ సంగమేశ్వర్ గౌడ్ నరసింహారెడ్డి షేక్ మజార్ ధనుంజయ్ మల్లేశం రాజు సేవాలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మునిసిపల్ పరిధిలోని బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక పిఎం తెలంగాణ ఆదర్శ పాఠశాల కోమటిపల్లి లో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందిని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికలు అందరూ ఎంతో ఉత్సాహంతో బాలల దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించడం జరిగింది బాలలందరూ వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొచ్చి విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని వారి వంటకాలను అమ్ముకున్నారు. దీని ద్వారా దీని ద్వారా పిల్లలలో వ్యాపార దృక్పథాన్ని నేర్చుకుంటారని వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు



## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం పట్ల పెద్ద శంకరంపేటలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు చేతబట్టి ర్యాలీగా వెళ్లి సంబరాలు చేసుకున్నారు ఈ మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు చేతబట్టి ర్యాలీగా వెళ్లి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్.. మురళి పంతులు.. సుభాష్ గౌడ్.. కుంట్ల రాములు.. మాజీ ఎంపీపీ రాజు.. రోమాల సాయిలు అధిక సంఖ్యలో



# ఘనంగా బాలల దినోత్సవం




**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మునిసిపల్ పరిధిలోని మంజీర విద్యాలయంలో శుక్ర వారం నాడు నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . పిల్లలందరూ రకరకాల వేషధారణలో వచ్చి అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది. వివిధ రకాల నృత్య ప్రదర్శనలతో ఆనందంగా గడపడం జరిగింది . పిల్లలందరూ నెహ్రూ గురించి ,బాలల దినోత్సవం అంటే వారికి ఎందుకు ఇష్టమో చక్కగా ఉపన్యసించడం జరిగింది .వ్యాసరచన, డ్రాయింగ్ పోటీ లో పాల్గొనడం జరిగింది .ఇందులో భాగంగా వాసవి మాట్లాడుతూ ఈరోజు నవంబర్ 14న బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నాం. అనేది వివరించడం జరిగింది ప్రధాని అయినటువంటి నెహ్రూ జి పుట్టినరోజు సందర్భంగా 1957 నుంచి బాలల దినోత్సవం అధికారికంగా ప్రకటించడం జరిగింది. పిల్లలే దేశ భవిష్యత్తు అందుకే మనం బాగా చదవాలి మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి రోజు కేవలం ఆటలు, వినోదం మాత్రమే కాదు భవిష్యత్తు కోసం సంకల్పం చేయాల్సిన రోజు గా చూడాలి మన కలలు పెద్దగా ఉండాలి. కృషి పటిష్టంగా ఉండాలి. చిన్నపిల్లలు కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో నచ్చేవి మంచి విద్య, మంచి విలువలు ,మంచి ఆచరణతో ముందుకు సాగాలి అని ఎక్కువసేపు పిల్లలకి సమయం ఇచ్చేవాడు. పిల్లల్లో నాయకత్వ గుణాలు ,ఆత్మవిశ్వాసం , సమాజ సేవాభావం పెంపొందించాలి .అందుకే ఈరోజునే బాలల దినోత్సవం గా పిల్లలకి "ఫ్రీడం డేగా "ప్రతి పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి మన భారతదేశ భవిష్యత్తు. పిల్లలందరికీ విద్య అవసరం అందుకే బాల కార్మికులు లేకుండా సర్వ శిక్ష అభియాన్ని ప్రారంభించి ప్రతి విద్యార్థి చదువుకునేటట్టుగా చేయడం జరిగింది. గాంధీజీ కూడా మనం ఈ ప్రపంచంలో యుద్ధానికి వ్యతిరేకంగా నిజమైన శాంతిని కొనసాగించాలంటే పిల్లలతో ప్రారంభించాలి అని చెప్పడం జరిగింది. అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ మూల్యమైన వరం అభం శుభం తెలియని పసి మనసులు తోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు కాబట్టి ఇలాంటి బాల్య%శీ% ఎంతో మధురం ,ఎన్నో మధురమైన స్మృతులతో, తల్లిదండ్రులతో, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గురువులతో గడపాలి. అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల క రెస్పాండ్ జితేందర్ రెడ్డి వాసవి ,ప్రిన్సిపల్ సురేష్ ,అనిల్ ,శ్రీశైలం మీనా ,మౌనిక , సాగరిక శ్రీనిత సంధ్య ,భావన తదితరులు పాల్గొన్నారు






## కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కిసాన్ యాప్ పై శుక్రవారం నాడు మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఏడిఏ బిక్షపతి హాజరై రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రత్తి యొక్క దిగుబడి ఎకరానికి రాష్ట్రంలో 7 క్వింటాళ్లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. కానీ ఏ రైతుకైనా ఎక్కువ దిగుబడి అంటే జిల్లా యావరేజ్ దిగుబడి 10 క్వింటాళ్లు వస్తే గనుక వెంటనే తమ ఏఈఓ దగ్గర నమోదు చేసుకుంటే ఆలెక్కన సిసిఐ లో ప్రతి కొనుగోలు జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎవరైనా కౌలు రైతులు ఉంటే గనక తమ యొక్క పట్టాదారు యజమాని ఆధార్ ఓటీపీ ద్వారా వారి యొక్క సమ్మతితో పండించిన పత్తి పంటను సిసిఐ లో వేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఈన, రైతులు పాల్గొన్నారు.



## జై దుర్గా భవాని మాత అన్నదాన కార్యక్రమం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



ఆదివారం నాడు అనగా 16.11.2025 ఆదివారము ఉదయం 12 గంటలకు శ్రీ శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని మాత మొక్కులో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును ఈ యొక్క కార్యక్రమానికి స్నేహితులు బంధువులు కుల బంధువులు గ్రామ ప్రజలు మండలంలోని ప్రజలు అధికారులు అనధికారులు ప్రతి ఒక్కరూ దయచేసి అమ్మవారి కృపకు పాత్రులై అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మమ్ము ఆనందింప చేయగలరని చేయగలరని మన్నపూర్తిగా కోరుకుంటూ రాలేక పోయమని చెప్పక రావాలి మీరు తప్పక ఆహ్వానించువారు బోయిని కళావతి యూత్ ఫెడరేషన్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిని శేఖర్ ముదిరాజ్ బోయిని సురేష్ బోయిని హర్షిత్ బోయిని హర్షిత్ రేణుక రేణుకప్రతి ఒక్కరూ రావాలని ఆశిస్తున్నాము